సిరిసిల్లలోని బతుకమ్మ ఘాట్ వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మహిళా కౌన్సిలర్లు, అర్బీలు

మున్సిపల్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 8: సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన బతుకమ్మ సంబురాలు అంబరాన్ని తాకాయి. స్థానిక బతుకమ్మ ఘాట్ వద్ద జరిగిన వేడుకలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళతోపాటు కౌన్సిలర్లు, సమాఖ్య సంఘాల మహిళలు పాల్గొని బతుకమ్మ పాటలపై ఆడిపాడారు. మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ బతుకమ్మ వద్ద మహిళలు బతుకమ్మ పాటలపై సందడి చేశారు. యవతులు దాండియా నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, పాలకవర్గ సభ్యులు, సమాఖ్య సంఘాల సభ్యులు, తదితరులున్నారు.

17వ పోలీస్ బెటాలియన్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 8: సిరిసిల్ల సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్‌లో మంగళవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని కమాండెంట్ శ్రీనివాస రావు పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు రాందాసు, ఉదయ భాస్కర్, ఎవో ప్రమీల, ఆర్ఐలు నారాయణ, శ్రీధర్, శ్రీనివాస్, పీ శ్రీనివాస్, నేమాజీ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ బెటాలియన్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

లోలెవల్ బ్రిడ్జిపై తాత్కాలిక మరమ్మతులు

కోనరావుపేట, అక్టోబర్ 8: మామిడిపల్లి, నిజామాబాద్ గ్రామాల మధ్యలోని ములవాగులోని లోలెవల్ బ్రిడ్జి ఇటీవల వరద ఉధృతికి ధ్వం సం కాగా ప్రభుత్వ వి ప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో తాత్కలిక మరమ్మతులు చేశారు. మూలవాగులోని వరదనీరు వెళ్లేందుకు పైపులను ఏర్పాటు చేసి ధ్వంసమైన చోట మొరం పోసి చదును చేశారు. దీంతో కోనరావుపేట, సిరిసిల్ల పట్టణాలకు వెళ్లేందుకు ప్రయాణికులకు, వాహనదారులకు మార్గం సుగుమమైంది.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

కోనరావుపేట, అక్టోబర్ 8: ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తిలో భాగంగా రాయితీపై అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని డీఆర్డీవో శేషాద్రి అన్నారు. మండలంలోని వట్టిమల్ల గ్రామంలో మదర్ యూనిట్‌లో ఉన్న పెరటి కోళ్లను స్వశక్తి సంఘం సభ్యులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మహిళలు పెరటి కోళ్ల సంరక్షణకు జాగ్రత్తలు పాటించి వాటిని పెంచుకోవాలని సూచించారు. ఇక్కడ ఏడీఆర్‌డీవో శ్రీనవాస్, డీపీఎం సుధారాణి, స్త్రీనిధి ఆర్ఎం రాంనారాయణ, ఏపీఎం రాకేశ్, సీసీలున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

రుద్రంగి, అక్టోబర్ 8: మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర ముదిరాజ్ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం యూత్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షునిగా గండి నవీన్, ఉపాధ్యక్షుడిగా గండి నారాయణ, ప్రధాన కార్యదర్శిగా పోగుల మోహన్ ఎన్నుకున్నామని సభ్యులు తెలిపారు. ఇక్కడ యూత్ సభ్యులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331785-All
VEHICLE FOR SALE
★MARUTHI BREZZA zxi BSVI-2023 Model. Vehicle No: TS23G2321, Contact: INDUSIND Bank. Cell: 99593 45748.
NTK-000
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189



వేములవాడలో మూలవాగు వద్ద వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, బీఆర్ఎస్ నాయకులు

వేములవాడలో మూలవాగులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు

వేములవాడలో బతుకమ్మ తెప్ప వద్ద వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ, తదితరులు

పోయిరా గౌరమ్మా.. పోయిరావమ్మా..

- మురిసిన మూలవాగు
- వేములవాడ పట్టణంతోపాటు పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు
- ఆడిపాడిన యువతులు, మహిళలు

వేములవాడ పట్టణంలోని మూలవాగు వద్ద మంగళవారం సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. ఇల్లంతకుంట మండలంలోని వెంకట్రావుపల్లి, వేములవాడ రూరల్ మండలం అనుపురం, కొడుముంజ, తిప్పాపూర్, కోనాయపల్లి, జయవరం, వట్టెంల, శాత్రాజుపల్లి, ఫాజుల్‌నగర్, బోయినపల్లి మండలం వరదవెల్లి, మానువాడ గ్రామాల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల కూడళ్ల వద్ద మహిళలు, యువతులు చేరి బతుకమ్మ ఆడారు. అనంతరం చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

-వేములవాడ టౌన్/ఇల్లంతకుంట/వేములవాడ రూరల్ / బోయినపల్లి , అక్టోబర్ 8

వేములవాడ రాజన్న సన్నిధిలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. పట్టణంలోని కూడల్లన్నీ తెలంగాణ ఆడపడుచుల ఆటాపాటలతో మారుమోగాయి. పట్టణంలోని మూలవాగుకు బతుకమ్మలతో మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చి బతుకమ్మ ఆడారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బతుకమ్మ తెప్పవద్ద నిమజ్జనం చేశారు.

హాజరైన పలువురు నాయకులు

వేములవాడలో సద్దుల బతుకమ్మ వేడుకలకు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు, మున్సిపల్‌చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, కరీంనగర్ జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ నాల్యకొండ అరుణ,రాఘవరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులతోపాటు తదితరులు హాజరయ్యారు.

పర్యవేక్షించిన అధికారులు

సద్దుల బతుకమ్మ వేడుకలను ఏఎస్పీ శేషాద్రినీ రెడ్డి ఆధ్వర్యంలో సీఐ వరప్రసాద్, ఎస్ఐ అంజయ్య, మారుతి పర్యవేక్షించారు.

వేములవాడలో మూలవాగు వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఉత్సవాల్లో పాల్గొని

రాజన్న ఆలయంలో కొలువుదీరిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తమ సిబ్బందితో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పర్యవేక్షించారు.

మూలవాగుకు గౌరమ్మ విగ్రహం

సద్దుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా మంగళవారం మున్సిపల్ కార్యాలయం నుంచి మేళతాళాలు, బాజా భజంత్రీల మధ్య గౌరమ్మ విగ్రహాన్ని మూలవాగుకు చేర్చారు. గౌరమ్మ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పురవీధులగుండా విగ్రహాన్ని తీసుకువెళ్లి మూలవాగులో బతుకమ్మ తెప్పపై ఉంచారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, వైస్‌చైర్మన్ బింగి మహేశ్, కౌన్సిలర్లు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి ఇంట్లో కుటుంబసభ్యులతో కలిసి బతుకమ్మ పేర్చారు. అలాగే ప్రజాగాయకురాలు విమలక్క బతుకమ్మ పేర్చారు.

పూలనే పూజించే సంప్రదాయం మనది : ప్రభుత్వ విప్

వేములవాడ టౌన్, అక్టోబర్ 8: పూలనే దేవతలుగా పూజించే సంప్రదాయం మనదని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా వారు మాట్లాడుతూ, వేములవాడలో ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకోవడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుందని, ఇక్కడి మహిళలు ఇటు పుట్టినింటా, అటు మెట్టినింటా రెండు చోట్లా బతుకమ్మ ఆడుకోవడం వారి అదృష్టమన్నారు. ఇది ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ అని అన్నారు.

వేములవాడలో బతుకమ్మ తెప్ప వద్ద వేడుకలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్

వేములవాడలో బతుకమ్మ ఆడుతున్న ప్రజా గాయకురాలు విమలక్క, మహిళలు

తెలంగాణ సంస్కృతికి ప్రతీక

వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. పువ్వులతో మహిళలు ఆనందంగా జరుపుకునే పండుగ ఈ బతుకమ్మ పండుగన్నారు. వేములవాడలో మాత్రం 7 రోజులకే జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. ఇక్కడ మహిళలు తల్లిగారింట్లో, అత్తగారింట్లో రెండుచోట్ల జరుపుకునే ఆచారం ఉందన్నారు. ప్రపంచంలో పూలతో పూలను కోలిచే పండుగ ఈ బతుకమ్మ అని పేర్కొన్నారు. ఐక్యత సోదరభావం, ప్రేమ కలగలిసి మానవహారంగా ఏర్పడుతూ పాటలు పాడుకుంటూ ఆనందంగా ఆడుకునే పండుగ బతుకమ్మ పండుగని తెలిపారు.

ఇల్లంతకుంట: మండలంలోని వెంకట్రావుపల్లిలోబతుకమ్మ ఆడుతున్న మహిళలు

వేములవాడ రూరల్ : అనుపురంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

వేములవాడలో మూలవాగు వద్ద బతుకమ్మలతో మహిళలు

నెమలి వాహనంపై జగన్మాత ఊరేగింపు

హంస వాహనంపై పురవీధులగుండా ఊరేగుతున్న అమ్మవారు

వేములవాడ టౌన్, అక్టోబర్ 8 : రాజన్న సన్నిధిలో వైభవంగా నిర్వహించబడే శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆరోరోజు మంగళవారం అమ్మవారు నెమళి వాహనంపై ఊరేగారు. సాక్షాత్తూ కాత్యాయిని అలంకార రూపంలో భక్తులను కటాక్షించారు. నెమలి వాహనంపై అధిష్ఠించిన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలను ఆలయ అర్చక, వేదపండితులు ఘనంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి అలంకరణరూపాన్ని నెమలి వాహనాధీశులైన స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయంలో ప్రదక్షిణ చేయించి పురవీధులగుండా ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా యూత్ గేమ్స్‌లో బడితండా విద్యార్థి ప్రతిభ

రుద్రంగి, అక్టోబర్ 8: గోవాలో ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు జరిగిన అల్ ఇండియా యూత్ గేమ్స్‌లో రుద్రంగి మండలం బడితండా గ్రామానికి చెందిన విద్యార్థి మాలోత్ అనిల్ 800 మీటర్ల రన్నింగ్ పోటీలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించాడు. దీంతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా యాదగిరి

వేములవాడ, అక్టోబర్ 8 : పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడుగా చిప్ప యాదగిరి మంగళవారం ఎన్నికయ్యారు. హైదరాబాద్ శివారులోని శామీర్‌పేట్‌లో నిర్వహించిన 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల సందర్భంగా వేములవాడకు చెందిన సీనియర్ నాయకుడు చిప్ప యాదగిరిని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో సుమారు 20 సంవత్సరాల పాటు వేములవాడ మండల శాఖ అధ్యక్షునిగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షునిగా, గత 3 పర్యాయాలు రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా, అసోసియేట్ అధ్యక్షుడుగా పని చేసిన చిప్ప యాదగిరి ని మరోసారి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల జిల్లా పిఆర్టిఎస్ నాయకులు కిరణ్, రమేశ్, రాంప్రభు, మధుకర్, మహేశ్‌లు హర్షం వ్యక్తం చేశారు.

కాత్యాయని అలంకారముతో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

ముస్తాబాద్: దుర్గామాత వద్ద దీపారాధన

కాత్యాయని అలంకారంలో లోకమాత

వేములవాడ టౌన్, అక్టోబర్ 8 : వేములవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వరక్షేత్రం నవరాత్రి శోభతో అలరారుతోంది. రాజన్న క్షేత్రంలో వెలసిన శ్రీరాజరాజేశ్వరీదేవి అమ్మవారు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆరోరోజు కాత్యాయని అలంకారంతో పూజలందుకుని భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి కాత్యాయని అలంకారంతో ఉన్న అమ్మవారు నెమలి వాహనంపై కొలువైన అనంతరం ఆలయంలో ప్రదక్షిణ చేయించి, పురవీధులగుండా ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు.

కోనరావుపేటలో దుర్గామాత వద్ద పూజలు చేస్తున్న వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

దుర్గామాతకు చల్మెడ పూజలు

కోనరావుపేట, అక్టోబర్ 8: మల్కపేట, కోనరావుపేట, నిమ్మపల్లి గ్రామాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాత వద్ద వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పూజలు నిర్వహించారు. ఇక్కడ సెస్ వైస్‌చైర్మన్ దేవరకొండ తిరుపతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేవయ్య, నేతలు న్యాలకొండ రాఘవరెడ్డి, గోపు పరశురాములు, జీవన్‌గౌడ్, రమణారెడ్డి, రత్నకర్‌రెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

ముస్తాబాద్, అక్టోబర్ 8 : మండల కేంద్రంలోని శివ కేశవ ఆలయంతో పాటు వివిధ గ్రామాల్లో శరన్నవరాత్రుల పురస్కరించుకొని అమ్మవారి మండపాల్లో హోమాలు, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు చేశారు. మండల కేంద్రంలోని రాక్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు, దీపారాధనలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఇల్లంతకుంట, అక్టోబర్ 8 : మండలంలోని పొత్తూరు గ్రామ దుర్గామాత మండపంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

నేటి నుంచి శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

- ఈ నెల 19వరకు వేడుకలు

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 8: సిరిసిల్లలో శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశారు. 800 ఏళ్ల చరిత్ర కలిగిన సిరిసిల్ల శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఈనెల 19వరకు జరుగనున్నాయి. తిరుమల వేంకటేశ్వరుడి తరహాలోనే సిరిసిల్లలో శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో అన్ని రకాల వాహన సేవలు నిర్వహిస్తారు. రథోత్సవాలను తిలకించేందుకు జిల్లా వ్యాప్తంగా నలుమూలల నుంచి లక్ష మందికి పైగా భక్తులు హాజరుకానున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

బతుకమ్మ వేడుకల్లో ఫ్లెక్సీ వివాదం

- కేంద్రమంత్రి బండి సంజయ్ ఫొటో చిన్నదిగా పెట్టడంపై నాయకుల ఆగ్రహం
- కుర్చీలు లేక వెనదిరిగిన కౌన్సిలర్లు

వేములవాడ, అక్టోబర్ 8: వేములవాడ సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఫ్లెక్సీల ఏర్పాటు వివాదానికి దారితీసింది. బతుకమ్మ తెప్ప వద్ద మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో వేదిక, ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. అయితే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఫొటో చిన్నగా పెట్టడంపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, అధికారులపై మండిపడ్డారు. సెంట్రల్ మినిస్టర్ ఫొటో కూడా పెద్దగా పెట్టకపోతే ఎలా..? అంటూ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఫ్లెక్సీలో పట్టణ సెస్ డైరెక్టర్ నామాల ఉమ ఫొటోను మరిచిపోయారు. తర్వాత తీసుకువచ్చి అతికించారు. ఇక వేదికపై ముఖ్య అతిథులకు అధికారులు కుర్చీలు ఏర్పాటు చేశారు. అయితే ఆలస్యంగా వచ్చిన కౌన్సిలర్లకు కుర్చీలు లేకపోవడం, అనధికార వ్యక్తులు వేదికపై కూర్చోవడానికి నిరసిస్తూ కౌన్సిలర్లు నిమ్మశేట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, సిరిగిరి రామ్‌చందర్, గోలి మహేశ్ అసహనం వ్యక్తం చేసి వేదిక నుంచి దిగి వెళ్లిపోయారు.

ఉత్సాహంగా పోలీస్ క్రీడలు

తెలంగాణ చౌక్, అక్టోబర్ 8: జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోర్ట్స్‌మీట్‌లో క్రీడా పోటీలు రెండోరోజు ఉత్సాహంగా కొనసాగాయి. మంగళవారం డీఏఆర్, సిరిసిల్ల స్ట్రైకర్స్ జట్ల మధ్య జరిగిన క్రికెట్ ఫైనల్ పోటీలను ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరై వీక్షించారు. బ్యాట్ పట్టి ఉత్సాహ పరిచారు. టీం స్పిరిట్‌తో పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని సూచించారు. ఇక్కడ పోలీస్ క్రీడాకారులు, సిబ్బంది ఉన్నారు.

క్రికెట్ పోటీలో పాల్గొన్న ఎస్పీ అఖిల్ మహాజన్

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 8: హరిదాస్‌నగర్‌కు చెందిన నలుగురికి వైద్య చికిత్సల కోసం రూ.74 వేలు మంజూరు కాగా చెక్కులను మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు లబ్ధిదారులకు మంగళవారం అందించారు. అలాగే గొల్లపల్లికి చెందిన 11 మందికి రూ.1.47లక్షలు మంజూరు కాగా సదరు చెక్కులను బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు అందె సురేశ్ చేతుల మీదుగా అందించారు. ఇక్కడ పీఏసీఎస్ డైరెక్టర్ పెంజర్ల నారాయణ, నాయకులు సిరికొండ నాగరాజు, ల్యాగల శ్రీనివాస్‌రెడ్డి, పాశం దేవరెడ్డి, ఎండీ జబ్బార్, కొండ దాసు తదితరులున్నారు.

హరిదాస్‌నగర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న నాయకులు